## కల్యాణి గౌరీ నోము

పూర్వకాలములో నిష్టాచార సాంప్రదాయమైన ఒక కుగ్రామముండేది. ఆ గ్రామంలో సద్గుణ సంపన్నురాలైన దంపతులుండేవారు. అదేమోగాని వారెంత ఆచారవంతులైన ఎంతో భక్తి వున్న వారికి వారి జీవితంలో సుఖ శాంతులు ఉండేవికావు. ఒక ఇల్లాలు నిరంతరమూ సమస్త దేవతలను తమను అనుగ్రహించ వలసినదిగా ప్రార్థిస్తుండేది

ఇలా కాలం గడుస్తుండగా ఒకనాడు ఒక వృద్ధురాలు గుమ్మం ముందు నిలబడి ఆమెను పేరు పెట్టి పిలిచింది. ఆ కేక విని వచ్చిన ఇల్లాలుకు ఒక పండు ముత్తైదువు గుమ్మం ముందు కనపడింది. ఎవరమ్మా నీవు నీకు ఏంకావాలి నన్నెందుకు పేరు పెట్టి పిలిచావని ప్రశ్నించింది. అమ్మా! యేమని చెప్పదును నా బాధ నాభర్త నన్ను ఎంతో ఆదరనగా చూస్తుంటాడు కాని నాసవితి ఆయన నెత్తికెక్కి ఆయనను ఆటలాదిస్తుంది ఇది చూసి సహించలేక ఇటుగా వచ్చాను. నీ గురించి ఈ ఊరి వారంతా ఎంతో ఘనంగా చెప్పారు. నీ ఇంట ఉండగోరి వచ్చాను. ఆ మాట విన్న ఆ ఇల్లాలు అమ్మా నీకు శరనిచ్చేపాటి స్తోమతున్న దానిని గాను ఎన్ని నోములు నోచినా ఫలితము దక్కని దీనురాలను, పెదరాలిని, నేన్నేవిధంగా ఆదరించాగాలనని వాపోయింది ఇల్లాలు

అమ్మా నీ పరిస్థితులన్నీ తెలుసుకొని వచ్చాను. నిన్ను శ్రమ పెట్టాలనిరాలేదు. నీతో కలిసి మెలసి ఉండాలన్న వుబలాతంతో వచ్చాను. కాదు కుదరదంటే వెళ్ళిపోతాను అన్నది ఆ ముత్తైదువ అమ్మ! నిన్ను వెళ్ళి పోమనడం నా ఉద్దేశంకాదమ్మా, నన్ను వెతుక్కుంటూ వచ్చిన నీకు చేతనైన సేవలు చేసుకుంటానని ఆమెను లోపలకు తీసుకవీలి కూర్చుండ బెట్టింది

నాకు తల చిరాకుగా వున్నది తలంటుపోసి నూనె రాసి తల దువ్వు అని అడిగింది. అడిగిందే తడవుగా అయ్యో అంతకంటేనా అని ఆమెకు తలంటు పోసింది. తల ఆరబోసి తలకు నూనె రాసి తలదువ్వింది. కంటికి కాటుక పెట్టింది కుంకుమ పెట్టింది తలలో పువ్వులు తురిమినది. ఆ తరువాత కూర్చోవలసినదని పీతవేసింది అప్రయత్నంగా ఆమె కాళ్ళకు నమస్కరించింది. దీర్ఘ సుమంగాలీభవ ఇష్టకామ్య ఫల సిద్ది రాస్తూ అని ఆశీర్వదించింది. ఆ ముదుసలి ముత్తైదువు అంతర్హితురాలై బిడ్డ ఇలా ఏడాదిపాటు రోజుకోకామేను ముస్తాబు చేసి ఆరాధించి తరించుతాని పలికింది. ఆ ప్రకారము ఆ ఇల్లాలు చేసి తరించింది.

sakallapoojalu

**ఉద్యాపన:** రూజు ఒక ముత్తైదువుకుతలంటుపోసి తలదువ్వి, పసుపు, కుంకుమ పెట్టి ఇలా సంవత్సరకాలం చెయ్యాలి. దీని కళ్యాణ గౌరీ నామి అంటారు. ఆఖరున ఒక పళ్ళెంలో మట్టెలు మంగళ సూత్రాలు కొత్త చీర రవికల గుడ్డ పెట్టి పెళ్లి పీటలు మీద వధువుకు వాయనమివ్వాలి. అట్టివారికి కలకాలం సౌభాగ్యం సంప్రాప్తిస్తా యి

sakalapoojalu